19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 08 ఆగస్టు 2025 పేజీలు : 8

# పిఏసిఎస్ చైర్మన్ మాతృమూర్తి హత్య





**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 7:** కొడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు మాతృమూర్తి మేన్నేని ప్రేమలతను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. బుధవారం రాత్రి కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండ గులు మేన్నేని ప్రేమలత(67) తలపై కర్రెలతో దాడి చేసి హత్య చేసి మృత దేహాన్ని చెట్ల పోదల్లో పడేశారు. గురు వారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ లు సంఘ టన స్థలాన్ని పరిశీలించి, డాగ్స్క్వా డ్స్ తనిఖీలు చేపట్టారు. మృతురాలి కోడ లు మేన్నేని స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చండి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 7 :** ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మంచిస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. హుజురాబాద్ లో గురువారం దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సభ సమావేశం జరిగింది. దీనికి హాజరైన మందకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు 6000 పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు 4 వేల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో స్పష్టమైన హామీని ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన ఇప్పటివరకు అది అమలు కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ హామీలపై ప్రతిపక్షాలు కూడా ఏమీ మాట్లాడడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందన్నారు. రాష్ట్రంలో అధికారపక్షంతో పాటు ప్రతిపక్షం కూడా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈనెల 13న హైదరాబాదులో జరిగే దివ్యాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**
**చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**
**కార్మికులందరికీ హెల్త్ కార్డులు, బీమా**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 7 :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభిం చారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య శ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయా న్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరి యం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు

# కార్పోరేట్ స్థాయి శిక్షణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట , ఆగస్టు 07 :** ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. లక్షల విలువైన కార్పొరేట్ స్థాయి శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల, బద్దెనపల్లిలోని సోషల్ వెల్ఫేర్, సారంపల్లి లోని ట్రైబల్ వెల్ఫే ర్, నేరెళ్లలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, ముస్తాబాద్లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ కళాశాలల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను శుక్రవారం కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, విద్య ద్వారానే మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ. లక్షలు విలువ చేసే ఆన్లైన్ శిక్షణ తరగతులు ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. రోజు వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని నిపుణులైన టీచర్లచే -2లో

# తల్లిపాలు అమృతం లాంటివి

**-బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి**
**-తల్లి బిడ్డల సంక్షేమానికి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు**
**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 7 :** తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సం యుక్త ఆధ్వర్యంలో కళాభారతిలో తల్లిపాల ప్రయోజనాలపై ఏర్పాటుచేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. సాధారణ ప్రసవం అయినా, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలు పట్టించాలని అన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ సమయం వృథా చేయకూ డదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యక తను ప్రతి మహిళకూ వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ -2లో

## హత్యకేసులో నిందితునికి జీవితఖైదు, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 7 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిఆర్ నగర్ కు చెందిన జగన్నాథం సమ్మయ్య(40) హత్య కేసులో నిందితుడైన బల్లని సారయ్యకు జీవితఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నారాయణ గురువారం తీర్పు వెలువరించారు. జగన్నాథం సమ్మయ్య, బల్లని సారయ్య మరికొందరు కలిసి పేకాట ఆడుతుంటే వారిని, పేకాటలో ఎప్పుడు సమ్మయ్య గెలిచే వాడని, సమ్మయ్యను ఏలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో 2021 ఆగస్టు 28న సారయ్య, మరో మైనర్ బాలుడితో కలిసి సమ్మయ్యను బండిపై ఎక్కించుకొని కోరుట్లకు వెళ్లి పేకాట ఆడగా అక్కడగా సమ్మయ్య పేకాటలో గెలువగా, అనంతరం తాటిపల్లి గ్రామ శివారులో పెద్దయ్య చెరువు కట్ట వద్ద అనుకున్న పథకం ప్రకారం సమ్మయ్యను బండరాయితో తలపై దాడి చేసి హత్య చేసి, సమ్మయ్య జేబులోని రూ.10వేలను తీసుకొని మృతదేహాన్ని చెరువులో తోసేసి వెళ్లారు.మృతుని సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడైన సారయ్య, మైనర్ బాలుడిని కోర్టులో హాజరుపర్చారు. కేసును విచారణ చేపట్టిన న్యాయమూర్తి నారాయణ నేరం రుజువు కావడంతో నిందితుడైన సారయ్యకు జీవితఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో మరో నిందితుడు మైనర్ కావడంతో అతనిపై జువైనల్ కోర్టు కేసు విచారణ జరుగుతుంది. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన ఏపిపి మల్లేశం, విచారణాధికారులు కృష్ణ కుమార్, చిరంజీవి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## జనవాసంలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం




**చురకలు విలేకరి, బీర్ పూర్,ఆగస్టు 7 :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో కే.డి.సి.సి బ్యాంకుకు దగ్గరలో విద్యుత్ స్తంభం పగులులు ఏర్పడి ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. కే.డి.సి.సి బ్యాంకుకు నిత్యం ప్రతిరోజు చాలామంది రైతులు వస్తారని అలాగే రోడ్డు గుండా నిత్యం వాహనాల రాకపోకలు ప్రజల రాకపోకలు జరుగుతుంటాయని, పగులు వచ్చిన విద్యుత్ స్తంభంతో భయం భయంగా ఉంటున్నట్టు చుట్టుపక్కల పరిసరాల ప్రజలు తెలుపుతున్నారు. విద్యుత్ స్తంభం మధ్యలో కింది భాగంలో చిన్నచిన్న పలుగులు ఏర్పడి ఉందని, కడ్డీలతో ఫిక్స్ చేసిన భాగంలో సపోర్టుతో నిలబడి ఉందని వేగంగా వీచే గాలులతో ఏ క్షణంలోనైనా విరిగి రోడ్డుపై పడే ప్రమాదం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. నిత్యం జనావాసంతో రద్దీగా ఉండే ప్రాంతం కావడం వలన ఎటువంటి ప్రమాదం జరగకముందే వీలైనంత తొందరగా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి పగులులు ఏర్పడిన విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గ్రామ ప్రజలు యువకులు కోరుచున్నారు.

## వైరల్ ఫీవర్స్ వచ్చాయి.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**-ఎంఈఓ కృష్ణ హరి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 07 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందని సోషల్ మీడియాలో వైరల్ కాగా ఎంఈఓ కృష్ణ హరి వెంటనే స్పందించి గురుకుల పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులను కలిసి వారితో మాట్లాడినట్లు తెలిపారు. ఎలాంటి ఫుడ్ పైజన్ జరగలేదని కొందరు విద్యార్థులు వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నట్లు ఆయన తెలిపారు.విద్యార్థులను ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడి డాక్టర్లు వారికి బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి ల్యాబ్ కు పంపారని వాటికి సంబంధించిన రిపోర్ట్స్ శుక్రవారం వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏదైనా సమాచారం ఉంటే తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ బిజెపి బిఎస్పీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 7.** బీసీలను కాంగ్రెస్ పార్టీ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు మోసం చేస్తున్నారని బి ఎస్ పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజ నరసయ్య ఆరోపించారు.బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురువారం మంథనిలో నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్ష తననిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిలుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్ , జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరయ్యారు.వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి



చేయాలని మండల,సెక్టార్,బూత్ కమిటీ లు నిర్మాణంచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారుబీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని బిజెపికి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పొందుపరచాలని డిమాండ్ చేశారు ఓట్లు కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్ నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్ బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్ సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి శిక్షణ

**మొదటి పేజీ తరువాయి...**పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని తెలిపారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని వివరించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు అమృతం లాంటివి

**మొదటి పేజీ తరువాయి...**వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామని అన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం, నీరు ఇవ్వరాదని అన్నారు. ఆరవ నెల నుండి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బిడ్డకు కనీసం ఏడాది పాటు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు.

తల్లిపాలు ఇవ్వకపోతే బిడ్డలో ఎదుగుదల తక్కువగా ఉండి పోషకాహార లోపం ఏర్పడుతుందని, తద్వారా అనారోగ్యం పాలవుతారని తెలిపారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆధ్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, నృత్య రూపకం ఆకట్టుకున్నాయి.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా రాణించాలి

**-కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 07 :** విద్యార్థులు బాగా చదివి. ఉన్నతంగా రాణించాలని కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపురం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ గారు ప్రసంగిస్తూ విద్యార్థులు బాగా కష్టపడి సంకల్పంతో చదివితే ఉన్నత స్థాయికి




ఎదుగుతారని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరం చాలని కోరారు అలాగే డాక్టర్ కె.వి.రమణాచారిరిటైర్డ్,డా.తిరుమల శ్రీనివాస చారి మరియు నాలాగా ఉన్నత స్థానంలో మీరందరూ ఎదగాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అలాగే ఈ సంవత్సరంలో ప్రతి సబ్జెక్టు లో 90 పైగా మార్కులు పొంది మొత్తం 550 పైగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి 10000 బహుకరిస్తారని ప్రకటించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు మరియు ఆరు నుండి 10వ తరగతి విద్యార్థులకు గత సంవత్సరం ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు శాలువా మరియు నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగింది .అలాగే ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు 105 మందికి విద్యార్థుల డైరీలు మరియు ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఆంగ్లం చూచి వ్రాత కాపీలు అందజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మనోహరాచారి ,దేవరాజు మరియు నారాయణపురం సేవా సంస్థ సలహాదారులు పాత లింగన్న,నారాయణ రెడ్డి, కిషన్, సుధాకర్ రావు సభ్యులు దేవి రెడ్డి ,సుదర్శన్ ,దేవా రెడ్డి, రాజు,తిరుపతి తో పాటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు

# మహాపాదయాత్ర భక్తులకు శ్రీ శాస్తా అన్న ప్రసాదం

**-కేరళ బార్డర్‌లో తెలుగు భక్తుల కోసం బిక్కనుర్ వారి సౌజన్యంతో సౌకర్యాలు**
**-శ్రీ శాస్తా అన్న ప్రసాద చైర్మన్,గురుస్వామి గుడిపాటి చంద్రశేఖర్ శర్మ**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 07 :** మహపాదయాత్ర భక్తులకు శ్రీ శాస్తా అన్న ప్రసాదం భక్తులు,దాతల సహకారం తో అందచేస్తు కేరళ బార్డర్ లో తెలుగు భక్తుల కోసం బిక్కనుర్ వారి సౌజన్యంతో సౌకర్యాలు చేస్తున్నట్లు శ్రీ శాస్తా అన్న ప్రసాద చైర్మన్, గురుస్వామి గుడిపాటి చంద్రశేఖర్ శర్మ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలోని అయ్యప్ప స్వామి అలయం లో శ్రీ శాస్తా అన్నప్రసాద ట్రాస్టు సభ్యులు అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు.ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌శర్మ మాట్లాడుతు అడివారం అయ్యప్పన్ అన్నదాన క్షేత్రం కేరళ సరిహద్దు లో పరమపుజా పరివ్రాజకాచార్య శ్రీ మధుసూధనానంద సరస్వతి స్వామి స్ధాపించిన శ్రీ శాస్తా అన్న ప్రసాద సేవా ట్రస్ట్ బిక్కునర్ వారి అధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు కాలినడక వచ్చే డిసెంబర్ 15 మెదలుకోని జనవరి 15 వరకు కేరళ సరిహద్దు తుమ్మనపట్టి గుడలూర్ తమిళనాడు ప్రాతం లో అన్నప్రసాద వితరణ ,సాయంత్రం అల్పాహార వితరణ ఉంటుంది.భక్తులందరూ ఈ సదావ కాశాన్ని వినియోగించు కోవలన్నారు. దాతలు విరాలలు ఇచ్చి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాలవలన్నారు. దాతలు రోజువారి ఖర్చు వివరములు ఫలాలకోసం 2 వేలు,పెరుగు కోసం రుపాయలు 2 ఐదు వందల,తేనీరు కోసం రుపాయలు 5 వేలు,అల్పాహారం కోసం రుపాయలు 10 వేలు, అన్న ప్రసాదం కోసం రుపాయలు 25 వేలు ఇవ్వలను కునే వారు మెట్ పల్లి అలయకమిటీని ఆశ్రయించలన్నారు. అనతరం అయప్పస్వామి అలయకమిటీ, గురుస్వాముల అధ్వర్యం లో సన్మాణ కాల్యక్రమం జరిగింది. పలువురు అన్నప్రసాద వితరణకు కానుకలు సమర్పించారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి అలయ గురుస్వామి మంత్రి అంజయ్య,అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటీ ప్రవిణ్, ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, చెట్లపెళ్ళి దేవేంధర్ గౌడ్, చెపురి రాము,పడిగెల నరేంధర్,బండి మణిదిఫ్,శ్రీ శాస్తా అన్నప్రసాద సేవట్రస్టు కోశాధికారి మెతిపెట లక్ష్మరెడ్డి, జాయింట్ సెకరెటరి కమ్మరిబస్కరచారి ,అర్చకులు ఆశోక్ శర్మ, సాగర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను ఈ పాస్ ద్వారానే విక్రయించాలి

**-డబ్బలో ఎరువుల దుకాణాలు తనిఖీలో ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (07) :** ఎరువులను ఈ పాస్ ద్వారా నే విక్రయించాలని ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామం లో డీసీఎంఎస్ ఎరువుల దుకాణాం ను గురువారం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, తహసీల్దార్ వరప్రసాద్ సంయుక్తంగా తనిఖీ చేశారు.దుకాణం లోని ఎరువులు వివ రాలు,బిల్ బుక్స్ రిజిస్టర్ ,ఈపాస్ మిషన్‌లో అమ్మకాలను పరిశీలిం చారు.ఎరువుల తప్ప కుండా ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలన్నారు. కాలం చెల్లిన ఎరువులు పురుగుమందుల విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.రైతులందరికీ యూరియా ప్రస్తుతం అవసరమున్న మేరకే విక్రయించాలని అధిక మొత్తం లో కొద్ది మంది రైతులకి విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.మండలం లో ఇప్పటికే 1700 మెట్రిక్ టన్స్ యూరియా రైతులకి అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు కూడా తమకు అవసరం ఉన్నంతవరకే యూరియా కొనుగోలు చేయాలని సీజన్ కు మొత్తం అవసరమైన యూరియాని ఒకేసారి కొనుగోలు చేయకుండా అవసరానికి తగినట్లు తీసుకొని సహకరించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు ఉన్న వాళ్ళకే ఇందిరమ్మ ఇళ్లా..?



**-ఇల్లు లేక కిరాయి ఉన్న అర్హులైన వారికి ఇవ్వాలంటు పిర్యాదు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (07) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపెదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,ఇందిరమ్మ కమిటీ లను లబ్దిదారుల ఎంపీక చేయ్యలని సుచించగా ఎంపికలో అవక తవకలు జరిగాయని కోరుతు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో ఇల్లు ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని గురువారం గోపు లలిత ఇబ్రహింపట్నం మండలపరిషత్ కార్యలయం లో పిర్యాదు చేశారు,గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు, అద్దెకు నివాసం ఉంటున్నవారు ఉన్నారని పిర్యాదు లో కోరారు.

## బిసి రిజర్వేషన్ల అమలు చేసేకే ఎన్నికలు నిర్వహించాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 7 :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసేకే స్ధానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, బిసిలకు 42 శాతం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఢిల్లీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధర్నా చేస్తే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కనీసం ధర్నాకు మద్దతు తెలుపలేదని ఎద్దేవా చేశారు. మొదటి నుండే



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని, ఢిల్లీలో నామమాత్రంగా ధర్నా చేశారని విమర్శించారు.

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఆగస్ట్ 07 :** ఒక మార్పు – అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని 11 వ వార్డులో చర్చి వద్ద చాలా రోజుల నుండి మురికి నీరు వెళ్లడానికి ఇబ్బంది ఉన్నందున సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మరియు ఎమ్మార్వో శ్రీమతి ఎన్ నీతా పరిశీలించినారు.కమిషనర్ శ్రీ టి మోహన్ మాట్లాడుతూ 11వ వార్డులో చర్చి వద్ద లేఅవుట్ లేకుండా వారు ఇల్లు కట్టుకొని మురికి నీరు వెళ్లకుండా ఇబ్బంది అవుతున్నందున అక్కడ సమస్యను పరిష్కరించి మురికి నీళ్లు వెళ్ళటానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీమతి ఎన్ నీత మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నరసయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షా బందన్ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కోమటికోండాపుర్ గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారంరాఖీ పౌర్ణమి ని పురస్కరించుకొని విద్యార్థినిలు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందస్తుగా రాఖీ కడుతూ నేను, నీకు రక్ష, నీవు,నాకు రక్ష,మనమిద్దరం దేశానికి రక్షా అంటూ వాగ్దానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ అనగా రక్షణ బంధం అన్నకు గానీ, తమ్మునికి గానీ ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మద, జ్యోష్ణ, రాణి విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేటలో తల్లిపాల వారోత్సవాలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగష్టు 07 :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామ అంగన్ వాడి కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆశా వర్కర్ జాడి లక్ష్మి బిడ్డకు తల్లిపాల విశిష్టత గురించి పాట రూపంలో పాడి బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు పాలిస్తే శరీరంలో మార్పులు వస్తాయనే అపోహలు వీడనాడాలని, తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలతో పాటు పిల్లలకు ఆరు మాసాలు కాగానే నాణ్యమైన పౌష్టికాహారం రెండు సంవత్సరాలు దాకా అందించాలని జాడి లక్ష్మి సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి మాట్లాడుతూ తల్లిపాలతో పాటు పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలు బయటి తినుబండారాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుదేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి, ఆశా వర్కర్లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ, అంగన్ వాడి కార్యకర్తలు కందుకాల గౌరీ మణి, ఎండి. జహేదా, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 7 :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్‌పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే.మణమ్మ అన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే.మణమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా,మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని,జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను వివరించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుందని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రు పాలు తప్పకుండా ఇవ్వాలని వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగు మాత్రలపై అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 7 :** నులిపురుగు నివారణ మాత్రల పై జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ నెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వయసు 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ పాఠశాలలు మరియు అంగన్ వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వబడతాయన్నారు. ఆగష్టు 11వ తేదీన పిల్లలందరూ పాఠశాలకు హాజరయ్యేలా చూసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయుడు అందించిన ఆల్బెండజోల్ మాత్రను నమిలి మింగేలా చూసుకోవాలన్నారు. 1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రను చూర్ణం చేసి అందించాలని,2 నుండి 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు పూర్తి ఆల్బెండజోల్ మాత్రను చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని,3 సంవత్సరాలకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఆల్బెండజోల్ మాత్రను సరిగ్గా నమిలి, పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ పత్తి రవీందర్, నెరేళ్ల వైద్యాధికారి శివ కుమారి,మున్సిపల్ మేనేజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 7 :** జగిత్యాల పట్టణంలోని టౌన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో గురువారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగిత్యాల పట్టణానికి చెందిన అభ్యాస పాఠశాల విద్యార్థినిలు పోలీసులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ రాఖి పండగ అక్కచెల్లెళ్లకు అన్నతమ్ములకు ఉన్న ఆత్మీయ బంధాన్ని కి గుర్తుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 7 :** జగిత్యాల ఆర్టిసి డిపోలో గురువారం ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిసి డిపో మేనేజర్ కల్పన మాట్లాడుతూ డ్రైవర్లు డ్యూటీకి వచ్చే సమయంలో ఏకాగ్రతతో రావాలని, టూవీలర్ వాహనాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి బస్సులను నడపవద్దన్నారు. కండక్టర్లు చూడకుంటే బస్సును రివర్స్ తీయవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. జగిత్యాలలోని బ్లాక్ స్పాట్స్ గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఎం కవిత, సెఫ్టీ వార్డెన్ ఎస్.రెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్‌రెడ్డిపై ఫేక్ వార్తను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 7 :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ఆంగ్ల దినపత్రిక న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా,కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి,దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐకి వివరించారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ సలిం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (07) :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇబ్రహింపట్నం ఎంపీడీఓ సలిం అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం ఎంపిడిఓ సలిం శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈసందర్భంగా శానిటేషన్ చేసుకోని ఆసుపత్రి పరిసారలను శుభ్రం గా ఉంచుకోవలన్నారు.ఇక్కడ డాక్టర్ హరీష్,పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు హెల్త్ సెంటర్

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 07 :** పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవనం ను నిర్మిస్తున్నట్లు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి అన్నారు. పట్టణంలోని వైయస్సార్ అర్బన్ కాలనీలో ఒక కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను షాకీర్ సిద్ధికి గురువారం పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని. పనులు త్వరగా పూర్తి చేయాలని లేబర్ కు సూచించారు. ఈ భవన నిర్మాణం ద్వారా కాలనీ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని దూర ప్రయాణ భారం తగ్గుతుందని తెలిపారు. వైయస్సార్ అర్బన్ కాలనీలో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు షాకీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నరసయ్య, చంద్రకాంత్, వెంకన్న, సాయిలు, లక్ష్మి లు ఉన్నారు.

## ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించిన ప్రియురాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు బైఠాయించిన ఘటన గురవారం చోటుచేసుకుంది. బాధితురాలు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండారి రాజు, ఓ యువతి గత కొంత కాలంగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు తమ సంఘ సభ్యుల వద్దకు రాజును పిలిపించి మాట్లాడారు. అయితే డీఎన్ఏ పరీక్ష చేయించాలని, నిర్ధారణ అయితే తల్లి, బిడ్డను పోషిస్తానని చెప్పి జారుకున్నాడు. దీంతో ఆ బాధిత యువతి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నది. అదే విధంగా తనను నమ్మించి మోసం చేసిన ప్రియుడిపై పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

# అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 7 :** సింగరేణిలో అవుట్ సోర్సింగ్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మిక సంఘం నాయకుడు మద్దెల శ్రీనివాస్ సి & ఎం డి ని కోరారు.సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ కార్మికులకు సంస్థ సీ అండ్ ఎండి ఆదేశానుసారం ఈఎస్ఐ అమలకు తక్షణమే చర్యలు చేపట్టాలని,దీనిపై కాంట్రాక్టర్లు, అధి కారులు, కార్మికులు అవగాహన చేసుకుని తక్షణమే సభ్యులుగా నమోదు చేసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం శ్రీమతి కవిత నాయుడు తెలిపారు.ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈఎస్ఐ వారు ప్రత్యేకంగా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సింగరేణిలో ఈఎస్ఐ లో నమోదు కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్టు తెలిపారు.బుధవారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో శ్రీమతి కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 1948 ఈఎస్ఐ ఆక్ట్ ప్రకారం 21,000/- లోపు వేతనం పొందుతున్న వారు దీనిలో అర్హులని తెలిపారు. సింగరేణిలో ఈఎస్ఐ ప్రారంభం సందర్భంగా ముందుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద కొత్తగూడెం కార్పొరేటు, మరియు కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు,ఏజీఎం పర్సనల్ అజయ్ కుమార్ మరియు ఈఎస్ఐ కి సంబంధించిన వరంగల్ హైదరాబాద్ రీజినల్ అధికారులు సాయి,కిరణ్ లు పాల్గొని ప్రసంగించారు.దీనివల్ల కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ కార్మికుల కు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు మరియు ప్రమాద నష్టపరిహారం, హెల్త్ ఇన్సూరెన్స్ అనేక రకాల సంక్షేమ సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేటు,కొత్తగూడెం ఏరియా,సత్తుపల్లి కీ సంబంధించిన కాంట్రాక్టర్స్, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ఓడి లు మరియు యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అమలకు చర్యలు చేపట్టిన సింగరేణి అధికారులకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘము -టి సి కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# గాయపడ్డ విద్యార్థిని పరామర్శించిన కేకే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 7 :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో బోల్తా పడి అశ్విని ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి హార్షద్ రిజ్వన్ (15)ను అదేవిధంగా ప్లేట్లెట్స్ తగ్గి చికిత్స పొందుతున్న గంభీరావుపేట మాజీ జెడ్పిటిసి కోమ్మిరి శెట్టి విజయ లక్ష్మన్‌లను సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి గురువారం అశ్విని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అక్కడి నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో చెరవాణిలో మాట్లాడి గాయపడిన విద్యార్థి హర్షద్ రిజ్వాన్ వైద్య ఖర్చుల కింద ఆర్థిక సహాయం అందించాలని కేకే జిల్లా కలెక్టర్‌ను కోరాగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు.అనంతరం అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామిని విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు.ఆయనకు ఆపరేషన్ చేయడానికి 8:00 గంటల సమయం పట్టిందని ప్రస్తుతం కోరుకుంటున్నాడని ఆరోగ్య పరిస్థితి నిలకడగనే ఉందని డాక్టర్ జి సత్యనారాయణ స్వామి చెప్పారు.హాస్పిటల్ నిర్వహణ బాధ్యతలు ప్రస్తుత పరిస్థితుల్లో కష్టంగా ఉన్నాయన్నారు.లాభాపేక్ష లేకుండానే ఇంకా సేవా భావంతోనే పనిచేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.ఈ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ముస్తాబాదులో పీపుల్స్ హాస్పిటల్‌ను డాక్టర్ శంకర్,ఎల్లారెడ్డిపేటలో అశ్విని హాస్పిటల్‌ను డాక్టర్ జి సత్యనారాయణ స్వామి స్థాపించిగత 30 సంవత్సరాలకు నుండి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారని కేకే మహేందర్ రెడ్డి వారి వైద్య సేవలను కొనియాడారు. కేకే వెంట పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడీ రాం రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు,నాయకులు పందిర్ల లింగ గౌడ్ బండారి బాల్ రెడ్డి,నంది కిషన్,ఎడ్ల రాజ్ కుమార్ వంగ మల్లారెడ్డి గుల్లపల్లి లక్ష్మారెడ్డి, చెరుకు ఎల్లన్న యాదవ్ ఉప్పుల రవి పందిర్ల శ్రీనివాస్ గౌడ్,మూర్తి వెంకటేష్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట బుచ్చ గౌడ్,గంట వెంకటేష్ గౌడ్, అంతేరుపుల గోపాల్‌లు ఉన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు
# దేశభక్తిని పెంపొందించుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 7 :** విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంచుకోవాలని కమాన్ పూర్ మండలం జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అన్నారు. గురువారం పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమంతా దేశానికి రక్ష అంటూ ఒకరికొకరు రాఖీ బంధన్లను విద్యార్థులు విద్యార్థులు కట్టారు. ప్రతి విద్యార్థి రాఖీ వేడుకల్లో పాల్గొని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి ధర్మానికి రక్షా అని తప్పకుండా అనాలి అని పేర్కొన్నారు. గురువుల పట్ల మర్యాదగా ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు గంగారాం నాగరాజు శ్రీనివాస్ శ్రీదేవి వేణుగోపాల్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 7 :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో బియ్యం మరియు ఆర్థిక సాయం గురువారం అందజేశారు.కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బీరన్న నగర్కు చెందిన 35సంవత్సరాల వయస్సు గల కురిమిండ్ల రంజిత్ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర ఖర్చుల నిమిత్తం 1400 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే అంబేద్కర్ నగర్కు చెందిన ఇరుగురాల రాజేందర్ కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించగా అతని భార్య ఇరుగురాల తిరుమలకు 50కిలోల బియ్యం అందజేసి మరణించిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్ తో పాటు కళ్లెపెల్లి నర్సింగరావు, సాగర్ల మహేష్, ఇరుగురాల వెంకటి, రేణికుంట్ల దుర్గయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికలపేట రోడ్డు పనులు ప్రారంభం
**-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 7 :** కమాన్ పూర్ గ్రామం లోని శ్రీపాదరావు విగ్రహం నుండి పెంచికలపేట వరకు రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి.ఇటీవలే కమాన్ పూర్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇటీవలే ప్రమాణస్వీకారం జరిగా ఆ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. రోడ్డు పనులు ప్రారంభం కాలేదని మంత్రి దృష్టికి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు తీసుకెళ్లారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ పిడిఆర్ కు వెంటనే పెంచికల పేట రోడ్డు పనులు ప్రారంభించాలని మంత్రి ఆదేశాలు జారీ చేయడంతో స్పందించిన కాంట్రాక్టర్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టి రోడ్డు ప్రక్కన ఉన్న ముళ్ళ పొదలను తొలగించే కార్యక్రమంతో పనులను ప్రారంభించారు. కాగా రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు కమాన్‌పూర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీణవంకలో
# మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 07 :** వీణవంక మండలంలో మినీ మార్కెట్ యార్డ్ కొరకు ఆర్డిఓ ను, ఎమ్మార్వో ని కలిసిన వినతి పత్రం అందజేసిన జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు నాయకులు అనంతరం మాట్లాడారు.వీణవంక మండల కేంద్రంలో చుట్టుప్రక్కల గ్రామాలు సుమారుగా 30 గ్రామాల వరకు ఉంటాయి పండించిన పంటను రైతులు అతిపెద్ద మార్కెట్ అయినా జమ్మికుంట కు కాటన్ జొన్నలు వడ్లు గాని తీసుకపోవడం రావడం ఇబ్బందిగా ఉంది రైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో దీనిని దృష్టిలో ఉంచుకొని జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించి మినీ మార్కెట్ ధాన్యం నిలువ చేసే గోదాము సాంక్షన్ కొరకు అనుమతి ఇవ్వడం జరిగిందనీ తెలియజేశారు.ప్రభుత్వ అనుమతి కొరకు భూ స్థలం కేటాయింపు కొరకు ఆర్డిఓ, తాసిల్దార్ నీ కలిశారు.పరిశీలించి కేటాయిస్తామని సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో కర్ర భగవాన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్ ,రషీద్ భాష,నాయకులు పత్తి సమిరెడ్డి ,చొక్కా రావు, కొండల్ రెడ్డి,అఖిల్ ఆవాల రామకృష్ణ, గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్ మోటం శ్రీనివాస్, ఎం.డి రజాక్ పాల్గొన్నారు.

# సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో చండీయాగం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఆగస్టు 7 :** లోక కళ్యాణార్థం చండీయాగం నిర్వహించడం జరిగిందని పెద్దపెల్లి బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ లో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వారి తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వసుమతితో కలసి మహాచండి హెూమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...లోక కళ్యాణర్ధం, మంథని నియోజకవర్గ ప్రజలందరు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని, దేవాలయల పరిరక్షణ కొరకై ఈ చండి యాగం నిర్వహించినట్లు వారు తెలిపారు.శ్రీ పాలేపు చంద్రశేఖర్ శాస్త్రిచే మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నాం చేనేత కళ

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 7 :** భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నాంగా నిలిచింది చేనేత కళ అని రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న



జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరి కరాన్ని జాకార్డ్గా పిలువ పడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షు లుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మ్యాకల కాంతారావు,గాజంగి అశోక్,బొమ్మ కంటి గోపాల్, సభ్యులు మచ్చ నారాయణ,మామిడాల లక్ష్మీనారా యణ,వాసం స్వామి,దాసరి గంగాధర్, దిలీప్,లక్ష్మీనారాయణ, ప్రభాకర్, గంగన్న,మధు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు చిన్నారులకు అమృతం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 7 :** పిల్లల సక్రమమైన అభివృద్ధి కోసం తల్లిపాలు చాలా అవసరం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ షమ్మీ సుల్తానా అన్నారు.మండలంలోని ఆత్మకూరు గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణి బాలింతలకు ముర్రుపాల ప్రాముఖ్యత,నవజాత శిశువు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి



వివరించారు. 6,7,8, నెలల గర్భిణీ స్త్రీలకు తల్లిపాల అవశ్యకత,వ్యక్తిగత పరిశుభ్రత,ప్రసవంకు ముందస్తు ప్రణాళికపై అవగాహన కల్పించి స్థానికంగా దొరికే పండ్లు,కూరగాయలు, ఆకుకూరలు సమృద్ధిగా తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాల్లో భోజనం చేయా లని తల్లులను కోరారు.అనంతరం అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఇందు లో పల్లె దవాఖాన డా. కృష్ణవేణి,హెల్త్ సూపర్వైజర్ మహేశ్వరి,ఏఆన్ఎం వసంత, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి,రాజేశ్వరి,ప్రమీల, సుజాత, నాగమణి,పద్మ ,శారద,ఆశ కార్యకర్తలు లక్ష్మీ,లావణ్య,గర్భిణిలు,బాలింతలు , కిషోర బాలికలు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంక వరప్రసాద్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 7 :** ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంక వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో గురువారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా చిలుముల రాజేందర్,ఉపాధ్యక్షులుగా వడ్లూరి రవీందర్,రెంటం శంకర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఘనంగా సన్మానించారు.సోమిశెట్టి మురళి అధ్యక్షతన నిర్వహించిన ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు స్తంభంకాడి శ్రీనివాస్, కోరుట్ల శ్రీరాములు, స్తంభంకాడి అశోక్,రేణికుంట రమేష్,ఆర్తి శ్రీకాంత్,ఉత్తెం పెద్దన్న ,రంగు శ్రీనివాస్,కళ్యాడపు శ్రీనివాస్,, చీర్ల రమేష్, కొంక సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 7 :** గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా భూభారతిలో రైతుల సమర్పిం



చిన దరఖాస్తులను ఏమేరకు సిబ్బంది పరిష్కరించరో వివరాలు అడిగి తెలుసు కున్నారు. దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సూచించారు.కాగా గొల్లపల్లి రెవెన్యూ సిబ్బందిపై పలుమార్లు ఫిర్యాదులు రావడంతో తహసీల్దార్ కార్యాల యాలనికి వచ్చి రికార్డులను పరిశీలించి ఆసహనం చెందినట్లు తెలిసింది.ఈ పరిశీలనలో తహసీల్దార్ వరందన్, ఆర్ఐ లు జీవన్, అనూష సిబ్బంది ఉన్నారు.

## ఫేక్ కాల్లను ఎత్తకూడదు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఆగస్టు 7 :** ఫేక్ కాల్స్ వస్తే ఎత్త కూడదు అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని ఎం జె పి బి సి డబ్ల్యూ ఆర్. మహాత్మా జ్యోతిభపులే, స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, స్నేహలత సురేష్ మరియు , ప్రిన్సిపాల్ పద్మ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 7 :** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ వేడుకలు గురువారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాటశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. నందయ్య ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరుపుకున్నారు.విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 7 :** కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 7 :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించబోతున్నట్లు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి తెలిపారు.గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగ్గిమల్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు న్యాలకొండ సునీత పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ,58 లను అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సునీత సేవలను కొనియాడారు. అనంతరం సునీతను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజన్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ లక్ష్మణ్ సంతోష్ సత్యనారాయణ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ హైస్కూల్‌ను తనిఖీ చేసిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 7 :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల ను గురువారం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం ప్రార్థన సమయంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగారు. పాఠశాలలో లైబ్రరీ మరియు ల్యాబ్ యొక్క వినియోగంపై ఆరా తీశారు.




గత మే మాసంలో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పై ఇచ్చిన శిక్షణ పాఠశాలలో ఏ మేరకు అమలు అవుతుందని తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్స్ టీచింగ్ డైరీలు, బేస్ లైన్ జవాబు పత్రాలను తనిఖీ చేశారు. ఈ మాసంలో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గా ప్రసాద్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి చంద్రకళ, సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్, రాజేష్, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కొండగట్టులో కోతులకు భవిష్యత్తులో

# శాశ్వత ఆహారానికి మొక్కలు పెంపకం

### -మొక్కలు నాటిన శ్రీ చైతన్య, శ్రీనిధి విద్యార్థుల ముందడుగు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 7 :** కొండగట్టు ప్రాంతంలో కోతులకు శాశ్వత ఆహారం అందించాలని ఒక సదుద్దేశంతో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో పాటు నేచర్ లవర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అల్లనేరేడు ,రేగు, సీతాఫల్ ,మేడి, చింత లాంటి అనేక రకాల 500కు పైగా పళ్ళ మొక్కలను ఈరోజు నాటడం జరిగింది మొక్కలు నాటే ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీనిధి పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి ప్రతిరోజు ఎంతో మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు ఆ క్రమంలో చాలామంది ప్రతిరోజు కోతులకు ఆహారాన్ని అందించినప్పటికీ వాటికి సరిపోయేంత ఆహారం లభించకపోవడం లేదా ప్రతిరోజు భక్తులు ఆహారాన్ని అందించకపోవడం ద్వారా అడవిలో ఉండాల్సిన వానరాలు ప్రజా క్షేత్రంలోకి వస్తున్నాయి ఇలా రోడ్లపైకి రావడం వల్ల యాక్సిడెంట్ రూపంలో గానీ సరియైన ఆహారం లభించకపోవడం వల్ల అవి చనిపోయే ప్రమాదం ఉంది పూర్వకాలం నుండి అన్ని పురాణాల ప్రకారం కోతుల నుండి మనుషులుగా మారిన మనం ప్రతిరోజు ఎన్నో అవసరాల నిత్య అటవీ ప్రాంతాలను నరికి వేస్తూ అటవీ ప్రాంతాలలో లభించే పళ్ళ మొక్కలను మానవ అవసరాల నిమిత్తం వాటిని నరికి వేయడం ద్వారా రాబోయే రోజులలో వాటికి ఆహారం లభించడం చాలా కష్టమవుతుందని, భవిష్యత్తులో రాబోయే కారణాన్ని గుర్తించి ముందుగానే నేచురల్ లవర్ ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా శాశ్వతంగా కోతులకు ఆహారాన్ని అందించాలంటే ఇప్పటి నుండే అడవి ప్రాంతంలో వివిధ రకాల పళ్ళ మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తే అవి రాబోయే రోజులలో కోతులకు సరిపోయే ఆహారాన్ని అందించడానికి వీలవుతుందని ఒక సదుద్దేశంతో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతీ సంవత్సరము ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని ప్రతి విద్యా సంస్థ తీసుకుని సంవత్సరంలో ఒకరోజు ప్రతి విద్యార్థిచే ఒక మొక్క నాటించే కార్యక్రమాన్ని తీసుకోవాలని ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నేచర్ లవర్ ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇందులో పాల్గొన్న విద్యార్థులు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల రాజేందర్,నేచర్ లవర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు గులాం మొయినుద్దీన్ ఎఫ్ఆర్ఓ కొడిమ్యాల, సునీల్ కుమార్, సూపరిండెంట్ కొండగట్టు టెంపుల్, మోనిక, డిఆర్ఓ కొండగట్టు టి.రత్నమ్మ ఎఫ్ఎస్ఓ ఈ.ప్రవీణ్ కుమార్, ఎఫ్బిఓ ముత్యంపేట జి.రాజేశం, ఎఫ్బిఓ అండ్ బేస్ క్యాంపు వాచెర్, మహేందర్ కొండగట్టు దేవస్థాన సూపరిండెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం

### -ముగియనున్న శ్రీ ఆది వరహ జయంతి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్ ఆగస్టు 7 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామివారి అష్టోత్తర శత ఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో స్వామివారికి అభిషేకం వేద పండితుల మంచోత్సవాల మధ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి వద్ద సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం నిర్వహించారు అనంతరం నిత్యాభిషేకం గోపూజ కార్యక్రమం కొనసాగించారు. అలాగే చివరి రోజు పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగింది. కాగా చివరి రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొందరు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యం కమాన్ పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సింగరేణి సంస్థ సెక్యూరిటీ వారు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఆలయ ఈవో కాంతరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. వేద పండితులు కలకుంట్ల వరప్రసాద్ రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కలశ పూజలను నిర్వహించారు. కాగా ఈ వేడుకలకు గాను గోదావరిఖని ఏ సిపి మడత రమేష్, సింగరేణి సంస్థ ఆర్.జి.3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తోపాటు తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి.



## పలువురికి పరామర్శ



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 7 :** కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన గాడిపెల్లి నరేష్, గాడిపల్లి శ్రీనివాస్ కుటుంబాలు రోడ్డు ప్రమాదానికి గురి వారిని గురువారం టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోహన్రావుపేటకు చెందిన మాజీ ఎంపిటిసి కారకూరి నర్సయ్యమాతృమూర్తి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, నరేష్, రాజలింగం, నర్సయ్య, మహేష్, రమేష్, భూమయ్య తదితరులున్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 7 :** సారంగాపూర్ మండలంలోని లచ్చానాయక్ తండాకు చెందిన లావుడియా తిరుపతిని రేచపల్లి మానికి చెందిన దువాక రాములు కులం పేరుతో దూషించగా, తిరుపతి సారంగాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు దువాక రాములుపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 7 :** మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మెట్ పల్లి పట్టణ, మెట్ పల్లి మండల, ఇబ్రహీంపట్నం మండలం, మల్లాపూర్ మండలాలకు 58 లబ్ధిదారులకు మంజూరైన చెందిన రూ.13,34,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 7 :** మండలంలోని జగ్గాసాగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థిని విద్యార్థులతో కలిసి ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం ఈ దేశానికి రక్ష అంటూ ఒక్కరికొక్కరు రాఖీ కట్టుకున్నారు. అనంతరం భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి మాట్లాడుతూ మన సనాతన ధర్మం లో భాగమైనటువంటి రక్షాబంధన్ కార్యక్రమంతో పాఠశాల దశనుండే విద్యార్థిని విద్యార్థులలో సోదరా భావం మరియు దేశభక్తి పెరుగుతుందని అంటూ ముందస్తుగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసాల ప్రశాంత్,పూసల సంపత్, ప్రధానోపాధ్యాయులు కోట ప్రభాకర్, బూస లక్ష్మణ్,అధ్యాపక బృందం మరియు అంగన్వాడి నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**-చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక తిరంగా అభియాన్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి**
**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 7 :** చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని,చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం రోజున తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ,బిజెపి నేత మాజీ జెడ్పిటిసిల ఆధ్వర్యంలో మండలంలోని పచ్చునూర్ ,తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం మండల కార్యాశాల , తిరంగా అభియాన్ ప్రోగ్రాంకు సంబంధించిన సన్నాక సమావేశం జరిగింది. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి , చేనేత కార్మికులను గౌరవించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ముఖ్యంగా 1905లో బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ప్రధానంగా ఈ ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం,స్థానిక చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు కొనసాగిందన్నారు. భారత్లో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని , గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. చేనేత పరిశ్రమతో ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు.11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం,కార్మికుల సంక్షేమం కట్టుబడి పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తిరంగా అభియాన్ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆపరేషన్ సింధూర్తో దేశ ఖ్యాతినీ విశ్వానికి చాటి చెప్పడం జరిగిందన్నారు.భారతదేశ శక్తి సామర్థ్యాలు నేడు ప్రపంచ దేశాలు గుర్తించాయని ,దేశంలో ఉండే కాంగ్రెస్,ఇతర ప్రతిపక్ష పార్టీలకు మాత్రం గుర్తించడం లేదని , ఆపరేషన్ సింధూరపై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని కించపరిచేలా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు . బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా దేశ , త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలు , గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించేలా, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ , పచ్చునూరు గ్రామాలలో పలువురు చేనేత వృత్తిదారులు, కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసి ఒడ్డె రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు, జిల్లా ఈసి సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,తమ్మనవేణి రాజు యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,రామిడి మహేందర్ రెడ్డి,ఉప్పులేటి జీవన్,వీణవంక అంజి,ఈగ వెంకటేశం, అందె శేఖర్,చేనేత సంఘం నాయకులు అడిచర్ల రవి, లక్ష్మణ్,పిస్క భూమేష్,రాజ్ కుమార్,బండి స్వామి,కాల్వ శ్రీనివాస్, మల్లేశం గౌడ్,మహేష్,కామెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి కాపాడండి




**చురకలు ప్రతినిధి ,హుజూరాబాద్, ఆగస్టు 7 :** తన భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లెకు చెందిన పురేళ్ల సురేష్ అనే యువకుడు వేడుకుంటున్నాడు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో గురువారం తనకు ఎదురవుతున్న వేధింపులను సమగ్రంగా వివరించాడు.తన కుటుంబానికి భూ కబ్జాదారుల నుండి ప్రాణహాని ఉందని, భూమికి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు,అనుమతులు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారని తెలిపాడు. దీని వెనుక స్థానిక రాజకీయ నాయకులు, పోలీసుల అండ ఉందని సురేష్ ఆందోళన వ్యక్తం చేశాడు.2012లో తన తండ్రి పురేళ్ల భద్రయ్య, పెదనాన్న పురేళ్ల రాజయ్య వద్ద మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారని సురేష్ తెలిపాడు.ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు,నాలా కన్వర్షన్, మున్సిపల్ పర్మిషన్, రెవెన్యూ పత్రాలు అన్నీ తమ పేరుపై ఉన్నాయని చెప్పాడు. అయినప్పటికీ, కొటం ప్రమీల, పార్వతి సుమన్ అనే వ్యక్తులు ఇంటి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించాడు.ఈ విషయమై జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్కి నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, అది సివిల్ తగాదా అని చెప్తున్నారని సురేష్ వాపోయాడు. సీపీకి ఫిర్యాదు చేసినా,సీఐ తప్పుదోవ పట్టించి తనపైనే కేసు నమోదు చేయించేలా తమ వ్యతిరేకులను పురమాయిస్తున్నాడని ఆరోపించాడు.దీంతో సురేష్ మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించగా, సీఐపై విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపాడు.అధికారులు, పోలీసులు తన భూమిలో ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించాలని సురేష్ కోరాడు.తనకు,తన కుటుంబానికి న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని హెచ్చరించాడు. ఇదిలా ఉంటే సురేష్, భూ వివాద విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**-సిరిసిల్లలోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కే కే మహేందర్ రెడ్డి**
**-పాల్గొన్న నేత కార్మికులు, ఆసాములు, యజమానులు, చేనేత జౌళి శాఖ అధికారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 07 :** జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు.జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు, స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, నేత కార్మికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్లో నేడు గద్దర్ రెండో వర్ధంతి సభ

**-శనిగరం బాబ్జి పిలుపు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 7 :** హుజురాబాద్ పట్టణంలో నేడు (ఆగస్టు 8 శుక్రవారం) జరిగే ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి పిలుపునిచ్చారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో జరగనున్న ఈ సభకు పెద్ద సంఖ్యలో అభిమానులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. గురువారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో ఆయన కళాకారులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్కు ఘన నివాళులు అర్పించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్,ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం హాజరవుతారని తెలిపారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులచే గద్దర్కు ఆట, పాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని, అనంతరం అక్కడి నుండి సిటీ సెంట్రల్ హాల్ వరకు ర్యాలీగా వెళ్తామని ఆయన వివరించారు. కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని గద్దర్ ఆశయాలను స్మరించుకోవాలని బాబ్జి కోరారు. ఈ సమావేశంలో కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్, పుల్ల వెంకన్న ,ఆవునూరు సుధాకర్, వేల్పుల విజయేందర్, నగారే రాజన్న, రావుల తిరుపతి, ఎండి రహీం, మేకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హత లేని వ్యక్తులతో స్కూల్ బస్సును నడిపి

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

**-యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు బిజెపి నాయకుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం అర్హత లేని వ్యక్తులతో స్కూల్ బస్సులను నడిపి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల డిమాండ్ చేశారు,అర్హతలేని డ్రైవింగ్ లైసెన్స్లేని వ్యక్తులతో స్కూల్ బస్సులను నడిపిస్తున్నారని ఇదేంటని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్,గణేష్ ముదిరాజ్ , సోషల్ మీడియా ప్రతినిధి మాలోత్ సాయి కిరణ్నాయక్లు పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ఎంఈఓ కృష్ణ హారి కి ఫిర్యాదు చేయగా ఎంఈఓ వెంటనే స్పందించి మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను సందర్శించి సంఘటన పై పూర్వాపరాలు పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. మాస్టర్ మైండ్స్ స్కూల్ యజమాన్యంతో పాటు ఎల్లారెడ్డిపేట మండలంలో లైసెన్స్ లేని డ్రైవర్లతో ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు,జిల్లా ఎస్పీకి,జిల్లా విద్యాధికారికి సిరిసిల్ల మోటర్ వెహికల్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు.